www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:15, శనివారం, 04.11. 2023



# సర్కారు నిర్లక్ష్యమే!

## ప్లానింగ్, డిజైన్ లోపంతోనే 'మేడిగడ్డ' కుంగుబాటు

- ఇక పనికిరాకపోవచ్చని 'ఏన్డీఎస్ఏ' సంచలన రిపోర్ట్
- సరిచేయకుండా.. రిజర్వాయర్ నింపితే కూలే ప్రమాదం
- బ్యారేజ్‌ని పునాదుల నుంచి తొలగించాలని సిఫార్సు
- అన్నారం, సుందిళ్లలో కూడా ఇలాంటి సమస్యలే
- హడావిడిగా.. నిర్లక్ష్యంగా డ్యామ్‌లు కట్టారని నివేదిక

"కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ ఇక పనికిరాకపోవచ్చని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ భావిస్తోంది. ఇప్పుడున్న బ్యారేజీని ఉపయోగించడానికి అవకాశం లేదని ఎన్డీఎస్ఏ రిపోర్టులో పేర్కొంది. అన్నారం, సుందిళ్లలో కూడా ఇలాంటి సమస్యలు ఉన్నాయని తెలిపింది. మేడిగడ్డ ప్రాజెక్టుపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ సంచలన రిపోర్టు రిలీజ్ చేసింది. బ్యారేజీ ప్లానింగ్, డిజైన్ సరిగా లేవని, బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో దానిని పునాదుల నుంచి తొలగించి తిరిగి పూర్తిగా నిర్మించాల్సిందేనని డ్యామ్‌సేఫ్టీ అథారిటీ తన నివేదిక పేర్కొంది. నిర్మాణంలో క్వాలిటీ మెటీరియల్ కూడా వాడలేదని, బ్యారేజీ లోడ్ వల్ల ఇసుకపై ఉన్న కంకర కూడా కొట్టుకుపోయిందని, దీంతో పిల్లర్లు బలహీనంగా మారి కుంగిపోయిందని నిర్ధారించింది.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

**ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం**

అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇదే విధమైన సమస్యలను ఎదుర్కొనే అవకాశాలున్నాయని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. నిర్వాహణ లోపాలు, నిర్లక్ష్యం వల్ల బ్యారేజీ క్రమంగా బలహీనపడిందని, బ్యారేజీ వైఫల్యం ప్రజల జీవితాలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని నివేదికలో పేర్కొన్నారు. మేడిగడ్డలో ప్రస్తుతం తలెత్తిన సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు బ్యారేజీ మొత్తం ఉపయోగించే అవకాశం లేదని డ్యామ్ సేఫ్టీ అథారిటీ తేల్చేసింది.

**మెటీరియల్ క్వాలిటీలో లోపాలు**

ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ మరియు ఆపరేషన్ మెయింటెనెన్స్ విషయాల్లో వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి కారణమని

..మిగతా 2 లో




# షర్మిల.. అస్త్ర సన్యాసం

- వైఎస్సార్టీపీ పోటీకి దూరం
- కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయం
- పొంగులేటి మీద పోటీ చేయలేనని కామెంట్

**విశాలభారతి, హైదరాబాద్:**

వైఎస్ షర్మిల తేల్చేశారు. విలీనం.. పొత్తు.. అంటూ ఇన్నాళ్లూ వైఎస్ఆర్‌టీపీ కార్యకర్తలకు చెప్పుకుంటూ వచ్చిన షర్మిల.. అవి రెండే కాదు.. అసలు పోటీ కూడా లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఎన్నికల విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారంటూ గత రాత్రి కొంత మంది కార్యకర్తలు లోటస్ పాండ్ వద్ద హల్ చల్ సృష్టించారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు కూడా వైఎస్ షర్మిల వద్దకు వెళ్లి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీంతో తెలంగాణ ఎన్నికల విషయంలో వైఎస్ షర్మిల కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భేషరతు మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రభుత్వ ఓటు చీలితే అది అంతిమంగా బీఆర్ఎస్, కేసీఆర్‌కు లాభం చేకూరుస్తుంది. అదే జరిగితే చరిత్ర నన్ను క్షమించదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నానని షర్మిల చెప్పారు. కేసీఆర్ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించాలనే లక్ష్యంతోనే వైఎస్ఆర్టీపీని ఏర్పాటు చేశాను. రాష్ట్ర వ్యాప్తంగా 3,600 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశాను. అంతకు ముందే 42 మంగళవారాలు నిరసన దీక్షలు చేపట్టాను. ఇందుకు పార్టీ కార్యకర్తలు కూడా ఎంతో సహకరించారు. అయితే తెలంగాణలో ఉన్న వ్యతిరేక ఓటు చీలితే కేసీఆర్

..మిగతా 2 లో

# 9 స్థానాల్లో ఎంఐఎం పోటీ

- జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ లోనూ పోటీ
- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

**విశాలభారతి,హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీపై ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 9 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శుక్రవారం వెల్లడించారు. గతంలో తరహాలోనే తమ కంచుకోట అయిన చాంద్రాయణ గుట్ట, యాకుత్ పురా, చార్మినార్, బహుదూర్‌పురా, కార్వాన్, నాంపల్లి, మలక్ పేట స్థానాల్లో ఎంఐఎం పోటీ చేయనుంది. వీటితో పాటు కొత్తగా జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ స్థానాల్లో సైతం పోటీ చేస్తామని అసదుద్దీన్ కీలక ప్రకటన చేశారు. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ దారుసలాంలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈసారి ఎన్నికల్లో సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్ పోటీ చేయడం లేదని అసదుద్దీన్ ప్రకటించారు. కానీ వారు పార్టీ విజయం కోసం పనిచేస్తారని, పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటారని

..మిగతా 2 లో





# బీఆర్ఎస్‌లో చేరిన కాసాని జ్ఞానేశ్వర్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేసీఆర్
- ఈటల రాజేందర్ కన్నా పెద్ద మనిషి 'కాసాని'
- ముదిరాజ్‌లను 'ఈటల' ఎదగనియ్యలేదని కామెంట్
- పార్టీలో ముదిరాజ్‌లకు ప్రియారిటీ ఇస్తామని హామీ

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

వచ్చే ఎన్నికల్లో 112 స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలవాల్సిందేనని బీఆర్ఎస్ బాస్‌కేసీఆర్‌పిలుపునిచ్చారు. 7స్థానాలు తమవి కాదని చెప్పారు. టీడీపీకి రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్.. శుక్రవారం గజ్వేల్ నియోజక వర్గంలోని ఎర్రవల్లి కేసీఆర్ ఫాంహౌస్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌మాట్లాడుతూ కాసానికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు . భవిష్యత్‌లో చాలా అవకాశాలు ఉంటాయని ముదిరాజ్ లీడర్లను తయారు చేసుకుని అందరికీ పదవులు ఇస్తామని కేసీఆర్‌ఈ సందర్భంగా చెప్పారు. ఈటల రాజేందర్ కన్నా పెద్ద మనిషి కాసాని జ్ఞానేశ్వర్ మన పార్టీలోకి వచ్చారని, ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికల తరువాత ముదిరాజ్‌లతో ప్రత్యేక సమావేశం అవుతానని అన్నారు. వృత్తి పరంగా తెలంగాణలో ముదిరాజ్‌లకు న్యాయం జరిగిందన్నారు కేసీఆర్. గ్రామాల్లో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ముదిరాజ్‌ల నుండి ఎక్కువ సంఖ్యలో నాయకులు తయారు అవ్వాలని, ఈసారి రాజ్యసభ, ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్, మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జడ్పి, మున్సిపల్ చైర్మన్, స్థానిక సంస్థల పదవుల్లో ముదిరాజ్ లకు పెద్ద పీట వేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈటెల ఎవరిని ఎదగనివ్వలేదు, బండ ప్రకాష్ ని తీసుకొచ్చి ఎంపీ, ఎమ్మెల్సీ, కౌన్సిల్ వైస్ చైర్మన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు కేసీఆర్. ఎన్నికల తరువాత ఎంతో అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో.. ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారంపై తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ఏడాది కిందటే బీఆర్ఎస్ లోకి

..మిగతా 2 లో



# 'అన్నీ నేనే అనే సీఎం తీరుతోనే సమస్యలు'

- తెలంగాణ జనసమితి చీఫ్ ప్రొ. కోదండరాం
- కాళేశ్వరం వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలి
- అధికార దుర్వినియోగానికి 'కాళేశ్వరం' సాక్ష్యం

..మిగతా 2 లో

# కాంగ్రెస్ కే చాన్స్

- కేసీఆర్ను జనం నమ్మడం లేదు
- ప్రజలు భయపడేలా బీఆర్ఎస్ పాలన
- తెలంగాణలో రాచరిక పోకడలు
- రాష్ట్ర చిహ్నంలో త్యాగాల గుర్తులు ఎక్కడ?
- మీట్ ది ప్రెస్ లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**విశాలభారతి, హైదరాబాద్:**

పదేళ్లలో కేసీఆర్ గుడ్ విల్ సున్నా అని.. . కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యనించారు. హైదరాబాద్‌లో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

బీఆర్ఎస్ కూటమి, కాంగ్రెస్ కూటమి మధ్యే ఎన్నికలు బీఆర్ఎస్ కూటమి, కాంగ్రెస్ కూటమి మధ్యే ఎన్నికలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, ఎంఐఎం , బీఆర్ఎస్ ఒకే కూటమి అని రేవంత్ స్పష్టం చేశారు. వందశాతం ప్రజలు ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించి తీరతారని.. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చూసి ప్రజలే భయపడేలా బీఆర్ఎస్ పాలన ఉందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ పాలన ఎలా ఉందో యువత, రైతులు, మహిళలు అడిగితే బాగా చెబుతారన్నారు.

**రాష్ట్ర చిహ్నంలో మార్పు**

రాష్ట్ర చిహ్నంలోనే రాచరిక పోకడల గుర్తులు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర చిహ్నంలో ప్రజల త్యాగాల గుర్తులు ఉండాలన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో పోరాటాల స్ఫూర్తి కనిపించడం లేదని రేవంత్ ఆరోపించారు. తెలంగాణ కోసం ఎందరో యువకులు ప్రాణత్యాగం చేశారన్న ఆయన ఈ పదేళ్లలో కెసిఆర్ ఏం చెప్పారు.. ఏం జరిగిందో ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం నిధులు ఉపయోగపడ్డాయా ప్రజలు ఆలోచించాలని రేవంత్ ప్రజలను కోరారు. స్వరాష్ట్రంలో ఎన్నో మార్పులు వస్తాయని

..మిగతా 2 లో

# మందిమాటలు విని ఆగం కావొద్దు



- ఎన్నికలు రాగానే మాయలోల్లు వస్తారు
- అభ్యర్థులను, పార్టీలను చూడండి
- 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక సర్కారు కాంగ్రెస్ పార్టీదే..
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తేస్తారు
- రైతు బంధు ఆపేస్తారు... పథకాలు కట్ చేస్తారు
- ప్రజాఆశీర్వాదసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

..మిగతా 2 లో

# సర్కారు నిర్లక్ష్యమే!

మొదటిపేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు. బ్యారేజీ పునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడంతో పాటు ఫౌండేషన్ కోసం వినియోగించిన మెటీరియల్ పటిష్టతలో లోపాలు, వాటి సామర్థ్యం తక్కువగా ఉండటం, బ్యారేజీ ఎగువున లోడ్ వల్ల ఎగువన ఉన్న కాంక్రీట్ పైల్స్ బలహీనమై పిల్లర్స్ సపోర్ట్ బలహీనపడిందని అభిప్రాయపడ్డారు.

**సమాచారం అందజేతలో నిర్లక్ష్యమే**

మరోవైపు మేడిగడ్డ కుంగిపోవడంతో కేంద్ర జలసంఘం, కేంద్రం నియమించిన కమిటీ కోరిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని, 20 అంశాలపై వివరాలు అడిగితే కేవలం 12 అంశాల వివరాలను మాత్రమే ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన డేటా అసంపూర్ణంగా ఉందని నివేదికలో వివరించారు. 2023 అక్టోబర్ 29, లోపు పూర్తి వివరాలను అందించకపోతే బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన పరీక్షలు, అధ్యయనాలను రాష్ట్ర ప్రభుత్వం చేయలేదని భావించాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా తెలిపింది.

**కేంద్రానికి సమాచారం ఇయ్యలేదు**

వర్షాకాలానికి ముందు , ఆ తర్వాత ఇన్‌స్పెక్షన్ రిపోర్టులు, కంప్లీషన్ రిపోర్టులు, క్వాలిటీ రిపోర్టులు, థర్డ్ మానిటరింగ్ రిపోర్టులు, భౌగోళిక సమాచారం, వర్షాకాలం ముందు తర్వాత నది కొలతలను చూపించే స్ట్రక్చరల్ డ్రాయింగ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమాచారం అందించలేదు. ఉద్దేశపూర్వకంగా సమాచారాన్ని దాచిపెట్టినట్లయితే చట్టపరమైన చర్యలకు తీసుకునే అవకాశం తమకు ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలో పేర్కొంది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయని తేల్చింది. బ్యారేజ్ పునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోయిందని, నిర్మాణానికి వాడిన మెటీరియల్ పటిష్టంగా లేదని వివరించారు.

**పునాది కుంగిపోయి**

కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ కీలకం కాగా.. అక్టోబర్ 21న పునాది కుంగిపోయి, పిల్లర్లు దెబ్బతిన్నాయి. దీంతో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నియమించిన కమిటీ అక్టోబర్ 23న మేడిగడ్డ బ్యారేజ్‌ని పరిశీలించింది. బ్యారేజీ బ్లాక్ లలో సమస్య వల్ల మొత్తం బ్యారేజీని యథాతథంగా ఉపయోగించడానికి అవకాశం లేదని కమిటీ నివేదిక పేర్కొంది. ఈ దశలో రిజర్వాయర్ నింపితే బ్యారేజ్ మరింత కుంగుతుందని హెచ్చరించారు. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల నిర్మించారని భవిష్యత్తులో రెండు ప్రాజెక్టులలో ఇవే పరిస్థితిలో వచ్చే అవకాశం ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన అన్నారం, సందిళ్లను తనిఖీ చేయాలని కమిటీ సూచించింది.

**రిపోర్టులోని కీలక అంశాలు**

- ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్, మెయింటెనెన్స్ వైఫల్యంతో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిపోయాయి.
- బ్యారేజీ పునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోయింది.
- పునాది పదార్థం ఘనమైనది కాదు.
- బ్యారేజీ లోడ్ కారణంగా కాంక్రీటు తెగిపోయింది.
- బ్యారేజీని ఫ్లోటింగ్ స్ట్రక్చర్‌గా డిజైన్ చేశారు. కానీ ఫిక్స్‌డ్ స్ట్రక్చర్‌గా కాదు.
- బ్యారేజీ విఫలమైతే ఆర్థిక వ్యవస్థకు, ప్రజాజీవితానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది.
- బ్యారేజీ బ్లాకుల సమస్య కారణంగా మొత్తం బ్యారేజీని వినియోగించుకునే అవకాశం లేదు.
- ఈ దశలో రిజర్వాయర్ నిండితే బ్యారేజీ మరింత కుంగిపోతుంది.

# కాంగ్రెస్ కే చాన్స్

మొదటిపేజీ తరువాయి

ఆశించిన యువత ఆకాంక్షలు అడియాశలు అయ్యాయని రేవంత్ విమర్శించారు. పరీక్షల నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన పాత హామీలనే అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. తెలంగాణ కోసం ఎందరో యువకులు ప్రాణత్యాగం చేశారని.. రాష్ట్ర చిహ్నంలో ప్రజల త్యాగాల గుర్తులు ఉండాలన్నారు.

**చర్చకు రెడీ**

కాంగ్రెస్ దశాబ్ద పాలన బీఆర్ఎస్ దశాబ్ద పాలనపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 'మా పార్టీ నుంచి నేను, సీఎల్పీ భట్టి వస్తాం... మిగతా పార్టీల నుంచి ఇద్దరు చొప్పున రండి. చర్చ పెడితే పాలకు పాలు, నీళ్లకు నీళ్లు బయట పడతాయన్నారు. హైదరాబాద్‌లో ఐటీకి పునాది వేసింది కాంగ్రెస్. హైదరాబాద్‌ను పెట్టుబడి నగరంగా తీర్చిదిద్దుతాం. గంగా నదిలా మూసీని ప్రక్షాళన చేస్తాం. మూసీ రివర్ ఫ్రంట్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసే ప్రణాళిక మా దగ్గర ఉంది. అర్బన్, రూరల్ హైదరాబాద్‌కు కనెక్టివిటీ ఇవ్వనున్నామన్నారు. రాచకొండ గుట్టలను తెలంగాణ ఊటీలా అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని హామీ ఇచ్చారు.

**నేను కందిపప్పు.. కేటీఆర్ గన్నేరు పప్పు**

పిల్లర్లు కుంగాయి కాబట్టే మేడిగడ్డ బ్యారేజీ జాయింట్‌లో గ్యాప్ పెరిగిందన్నారు. ఒక మీటరు కుంగిందని అధికారులే చెబుతున్నారని.. తప్పించుకోవడానికే కేటీఆర్ ఏవేవో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తాము తప్పు చెబుతున్నామంటే.. అఖిలపక్షాన్ని తీసుకెళదామని.. ప్రాజెక్టు కుంగిందో లేదో వాళ్లే చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ నేతలవి లాజిక్ లేని వాదనలని విమర్శించారు.సంక్షేమాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. పెన్షన్లు, పక్కా ఇళ్లు లాంటి పథకాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ తాను చేసింది చెప్పుకోలేక కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు తనను కందిపప్పు అని కేటీఆర్ అంటున్నారని.. తాను కందిపప్పునేనని ఆరోగ్యానికి మంచిదన్నారు. కానీ కేటీఆర్ గన్నేరు పప్పు లాంటివారు.. తింటే చస్తారు. ఆరోగ్యం బాగుండాలంటే కందిపప్పు, ముద్దపప్పును తీసుకోండి.. గన్నేరు పప్పును కాదు అని సెటైర్ వేశారు.

**పొత్తులు చర్చలు నడుస్తున్నాయి**

కమ్యూనిస్టులతో పొత్తుల అంశం ఇంకా ముగియలేదని రేవంత్ అన్నారు. పొత్తు అంశంపై తమ సమన్వయ కమిటీ చర్చలు జరుపుతోందన్నారు. ధరణి పోర్టల్ పేరుతో ప్రభుత్వమే పెద్ద దళారీగా మారిందని ఆరోపించారు. ధరణిలో అత్యంత పెద్ద దళారులు కేసీఆర్ కుటుంబసభ్యులే అని.. తాము ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎందుకంత దుఃఖం అంటూ రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. చుక్క మందు, డబ్బు లేకుండా వెళదామని అధికార బీఆర్ఎస్ పార్టీతో సహా ఇతర పార్టీలను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కర సవాల్ చేశారు.

# షర్మిల.. అస్త్ర సన్యాసం

మొదటిపేజీ తరువాయి

మళ్లీ సీఎం అవుతారు.కేసీఆర్‌ను ఎదుర్కనే ఛాన్స్ కాంగ్రెస్‌కు ఉందని చాలా మంది సూచించారు. వైఎస్ఆర్ పటిష్టం చేసిన కాంగ్రెస్‌ను ఓడించ వద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే ఆలోచన తనకు లేదు. దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ మాత్రమే. అందుకే తెలంగాణ ఎన్నికల్లో వారికి నా మద్దతు ప్రకటిస్తున్నానని అన్నారు.

**పాలేరు ప్రజలకు నా క్షమాపణలు..**

పాలేరు నుంచి పోటీ చేయాలని గతంలో నిర్ణయించుకున్నాను. ఇప్పటికీ నాకు అక్కడే పోటీ చేయాలని ఉంది. కానీ అనివార్యంగా తప్పుకుంటున్నాను. అందుకే పాలేరు ప్రజలు తనను క్షమించాలని షర్మిల కోరారు. ఏనాటికైనా పాలేరు ప్రజలతో ఓటేయించుకొని గెలుస్తానని ఆమె మాటిచ్చారు.

తెలంగాణలో ఓదార్పు యాత్ర చేసినప్పుడు నా వెంట ప్రతీ రోజు తిరిగిన వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఒకప్పుడు ఆయన గెలుపు కోసం నేను, అమ్మ విజయలక్ష్మి ప్రచారం చేశాము. నేను పోటీ చేస్తున్నానని తెలిసి కూడా పొంగులేటి పాలేరు నుంచి నిలబడ్డారు. అలాంటప్పుడు నేనేం చేయాలి. పొంగులేటిని ఓడించాలా? ఓటమికి కారణం కావాలా?. అక్కడ కందాల ఉపేందర్ రెడ్డి, పొంగులేటి మధ్య తీవ్రమైన పోటీ జరుగుతోంది. రాష్ట్రమంతా పాలేరు వైపు చూస్తోంది. అందుకే పాలేరు బరిలో కూడా తాను ఉండటం లేదని చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాసాని జ్ఞానేశ్వర్

మొదటిపేజీ తరువాయి

రావాల్సి ఉండే, ఆలస్యమైనా రాజకీయంగా ఎంతో అనుభవజ్ఞులైన ఆయన రావడం మాకు శుభపరిణామం అన్నారు.

**కాసాని జ్ఞానేశ్వర్ తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ నాయకులు**

కాసాని జ్ఞానేశ్వర్ తో పాటు టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్, కార్యనిర్వహాక కార్యదర్శులు ప్రకాష్ ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, పుట్టి రాజు ముదిరాజ్, జగదీష్ యాదవ్, కార్యదర్శి మన్నే రాజు, సపన్ దేవ్ ముదిరాజ్, టీడీపీ మహేశ్వరం ఇంచార్జ్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కనకయ్య ముదిరాజ్, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ కరాటే రాజు ముదిరాజ్, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రతాప్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు చంద్రహాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి దూసరి వెంకటేష్ తదితరులు బీఆర్ఎస్ లో చేరారు.

# మందిమాటలు విని ఆగం కావొద్దు

విశాలభారతి, తెలంగాణ బ్యూరో:

ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ఎవరో చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటెయ్యొద్దని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సభ ,నిర్మల్ జిల్లా భైంసాలో ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ఆ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తున్నారు, ఆ అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ, దాని చరిత్ర, ఆ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, నేతల దృక్పథం చూసి వివేకంతో ఓటు వెయ్యాలన్నారు. దేశంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పునరుద్ఘాటించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్నా, ప్రజల్లో ప్రజాస్వామ్య పరిణతి రాలేదని అన్నారు.

**ప్రతిపక్షాలపై విమర్శలు**

ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై సీఎం కేసీఆర్ విమర్శలు చేశారు. రైతు బంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తేస్తామని చెబుతున్నారని, అదే జరిగితే మళ్లీ పైరవీలు మొదలవుతాయని, అన్నదాతలు అధికారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా ఎలా వస్తాయి? అని ప్రశ్నించారు. 'రాష్ట్రంలో 24 గంటల కరెంట్, ఇంటింటికీ నీళ్లు ఉచితంగా ఇస్తున్నాం. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ పెట్టుబడి సాయం చేస్తున్నాం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలా కష్టపడి అన్ని సమస్యలు పరిష్కరించుకున్నాం.' అని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రాన్ని 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఏం మేలు చేసిందని నిలదీశారు.

**బీజేపీ ఓట్లు ఎలా అడుగుతుంది.?**

ప్రధాని మోదీ రాష్ట్రానికి ఒక్క వైద్య కళాశాల కూడా ఇవ్వలేదని కేసీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే కనీసం ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఏమీ ఇవ్వకుండానే ఇవాళ బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానికి ప్రైవేటైజేషన్ పిచ్చి పట్టుకుందని మండిపడ్డారు. 'రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, కరెంట్ ఇలా అన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమన్నారు. రైతులకు నష్టం కలుగుతుందని నేను పెట్టలేదు. కోపంతో మనకు ఇచ్చే నిధుల్లో కోత విధించారు.' అని కేసీఆర్ వెల్లడించారు.



**'తెలంగాణ కోసమే బీఆర్ఎస్''**

తెలంగాణ కోసమే బీఆర్ఎస్ పుట్టిందని, ప్రజల సంక్షేమం కోసం అనేక హామీలు అమలు చేసినట్లు సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్మూరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆదాయం పెరిగే కొద్దీ సంక్షేమ పథకాలు పెంచుతున్నామని చెప్పారు. 10 హామీలిచ్చి, 100 హామీలు నెరవేర్చామని అన్నారు. దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న ఎస్సీలు బాగుపడాలనే ఉద్దేశంతోనే దళిత బంధు పథకం తెచ్చామని, ప్రతీ దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఆర్మూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ఆర్మూర్ సభలో జనం చూడగానే జీవన్ రెడ్డి గెలుపు ఖాయమైంది**

ఆర్మూర్ ,విశాలభారతి: ఆర్మూర్ జనం ప్రభంజనం ఉప్పెనల పాల్గొనడంతో జీవన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తాడని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. జీవన్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు రైతుల కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేశాడు ఆర్మూర్ రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కాల్పులు జరిగాయి జరిపారు, ఈ విషయం తెలుసుకొని కరీంనగర్ నుండి ఆర్మూర్ వచ్చి సంఘీభావం తెలిపారు అదేవిధంగా ప్రభుత్వం రాగానే ఎర్ర జొన్న రైతులకు బకాయిలు ఇప్పించడం జరిగింది జీవన్ రెడ్డి మా కుటుంబ సభ్యుడిగా ఉన్నాడు పట్టుదలతో పని చేసే గుణం అనునిత్యం ప్రజలలో ఉండడంతో జీవన్ రెడ్డికి ప్రజలపై ప్రేమ ఉందని తెలిపారు, ఏదైనా పని జరగాలంటే చేసిన పనిని విడిచిపెట్టకుండా చేస్తాడు, ఆర్మూర్ నియోజకవర్గంలో ఆలూర్, డొంకేశ్వర్ గ్రామాలను మండలాలుగా త్వరలో ఎన్నికలు ఉన్నాయి కావున కాంగ్రెస్ బీజేపీలు మీ వద్దకు వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పి ఓట్లు అడుగుతారు మీరు గమనించి పనిచేసే ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు కాంగ్రెస్ పార్టీ వారు అంటారు వ్యవసాయానికి 24 గంటల కరెంటు దండగ మూడు గంటలు సరిపోతుందని చెబుతారు మీరు గమనించి రైతు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు ఇక్కడి రైతులు వ్యవసాయాన్ని చేస్తారు వ్యవసాయం చేయడంలో అందరి కంటే భిన్నంగా ఉంటారు ప్రపంచంలో అంకాపూర్ ను ప్రచారం నేను చేసినంత ఎవరు చేయలేరని గుర్తు చేశారు, ఓటు అనేది మన తలరాతను మారుస్తుంది కావున ఓటు వజ్రాయుధం ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు ఇక్కడ ఉన్న అభ్యర్థి నీ గెలిపిస్తే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు మీరందరూ గమనించాలి బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజల కోసం రాష్ట్రం ఏర్పడక ముందు ఎట్లా ఉండేదో మీ అందరికీ తెలుసు నాణ్యమైన కరెంటు ఉండేది కాదు నీళ్లు లేవు నిధులు లేకపోవడం వలన చాలా ఇబ్బందులు గురయ్యాం రైతుబంధు దళిత బంధు పుట్టించింది కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఇటువంటి పథకాలు ప్రారంభించాలని ఎవరు దరఖాస్తు పెట్టలే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కరెంటును ప్రైవేటీకరణ చేయాలని అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో మోటార్లకు మీటర్లు పెట్టాలని చాలా ఒత్తిడి చేశారు కానీ మేము తిప్పి కొట్టాం రైతుల పక్షాన నిలబడి రైతుల కొరకు మంచి కార్యక్రమాలు చేస్తున్నాం అదేవిధంగా రైతుబంధు ద్వారా ఎందరో రైతుల మోకాలలో ఆనందాలను చూస్తున్నాం దురదృష్టవంతు రైతు మరణిస్తే రైతుకు బీమా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు మొదట ప్రారంభించినప్పుడు 50 వేల నుండి 75000 తర్వాత లక్ష రూపాయల వరకు పెంచాం దేశంలో బీడీ కార్మికుల కు పింఛన్లు ఇస్తున్నాం టేకేదారులకు పింఛన్ కల్పిస్తున్నాం ప్రభుత్వం ఏర్పడగానే నూతనంగా బీడీ కార్మికులకు కొత్త పింఛన్లు ప్రకటిస్తామని అన్నారు కొన్ని ప్రతిపక్ష నాయకులు ధరణిని తీసివేస్తామని అంటున్నారు ధరణిని తీసివేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయని అసహనం వ్యక్తం చేశారు తిరిగి పనులు కాకపోతే పైరవీకారం పెరిగి అన్యాయం జరుగుతుందని అదేవిధంగా టిఆర్ఎస్ ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు

**జీవన్ రెడ్డి మాట్లాడుతూ**

ఆర్మూర్ కు కేసీఆర్ సార్ అడిగింది ఇస్తాడు అడగండి కూడా ఇస్తాడని ప్రజా ఆశీర్వాద సభలో అన్నారు తనకు రాజకీయాలు నేర్పింది కేసీఆర్ అని గుర్తు చేసుకున్నారు మా అమ్మ సర్పంచ్ కాదు మా నాన్న ఉపసర్పంచ్ కాదు కేసీఆర్ నన్ను గుర్తించి ఈ స్థాయికి తీసుకొచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ఆర్మూర్ సిద్దుల గుట్ట మరియు 100 పడకల ఆసుపత్రి ఆర్మూర్ నియోజకవర్గంలో నూతన లిఫ్టులు సుర్బిరియాలు చేపూర్ ఇచ్చారని గుర్తు చేశారు ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్ , బిగాల గణేష్ గుప్తా, రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి ,దామోదర్ రావు ,తెలంగాణ మార్కెట్ చైర్మన్ మారా గంగారెడ్డి, జడ్పీ చైర్మన్ దాదానగర్ విఠల్రావు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎల్ ఎం బి రాజేశ్వర్ ,ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ ,వైస్ చైర్మన్ షేక్ మున్న ,ఎంపీపీలు వాకిడి సంతోష్ రెడ్డి ,మాస్త ప్రభాకర్, నరసయ్య, జెడ్పిటిసిలు సంతోష్ ,ఎర్రం యమునా ముత్యం ,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 9 స్థానాల్లో ఎంఐఎం పోటీ

మొదటిపేజీ తరువాయి

చెప్పారు. చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా, మలక్‌పేట, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాలకు ఎంఐఎం అభ్యర్థులను ప్రకటించారు. కాగా, కొత్తగా పోటీ చేయనున్న జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాలతో పాటు పాత స్థానం బహుదూర్‌పురా అభ్యర్థులను పెండింగ్ లో ఉంచింది ఎంఐఎం.

**ఎంఐఎం అభ్యర్థుల జాబితా వివరాలు..**

**చాంద్రాయణగుట్ట నియోజకవర్గం - అక్బరుద్దీన్ ఒవైసీ**

**చార్మినార్ నియోజకవర్గం - మీర్ జుల్ఫీకర్ అలీ సాహబ్ (మాజీ మేయర్)**

**యాకుత్ పురా నియోజకవర్గం - జాఫర్ హుస్సేన్ మెహరాజ్ సాహబ్**

**మలక్‌పేట నియోజకవర్గం - అహ్మద్ బలాలా**

**కార్వాన్ నియోజకవర్గం - కౌసర్ మొహియుద్దీన్ సాహబ్**

**నాంపల్లి నియోజకవర్గం - మాజిద్ హుస్సేన్ సాహబ్**

**ఎంఐఎం మేనిఫెస్టో ఇదే..**

దేశంలోని ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో ఓ మేనిఫెస్టో విడుదల చేస్తుంది. ఉచిత హామీలు, ప్రాజెక్టులు, స్కీములు లాంటివి పార్టీలు ప్రకటిస్తాయి. కానీ దేశంలో అన్ని పార్టీల కంటే భిన్నం మజ్లిస్ పార్టీ. ఆ పార్టీ ఎలాంటి మేనిఫెస్టో ప్రకటించదు. మేనిఫెస్టోను ప్రతీ సారి ఎన్నికల సంఘానికి సబ్‌మిట్ చేయాలి. తమకు ఎలాంటి మేనిఫెస్టో లేదని లేఖను మజ్లిస్ సబ్‌మిట్ చేయడం విశేషం. ఈ సారి కూడా ఎలాంటి మేనిఫెస్టో విడుదల చేయడం లేదని పార్టీ చీఫ్ అసదుద్దీన్ ప్రకటించారు. అయితే కొన్ని హామీలు పాతబస్తీ వాసులకు ఇచ్చారు.

**కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే మేనిఫెస్టో**

365 రోజులు ప్రజల మధ్యలో ఉండటమే మా ఎజెండా మేనిఫెస్టో అని అసదుద్దీన్ చెబుతున్నారు. ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా పార్టీ ఆఫీసులో నేరుగా ప్రజలను కలవడమే తమ మేనిఫెస్టోలో ప్రధాన అంశమమని ఇటీవల ఆయన వెల్లడించారు . సాధారణంగా పాతబస్తీలో ఏ చిన్న కార్యక్రమం అయినా, చివరికి అంత్యక్రియలు లాంటివి జరిగినా ఎంఐఎం నేతలు అందుబాటులో ఉంటారని చెబుతున్నారు. పెళ్లిళ్లు జరిగితే చిన్న నేత నుంచి ఎంపీ స్థాయి వరకు అంతా వెళ్లికి హాజరవుతామంటున్నారు.

**పెళ్లిళ్లకు ఖచ్చితంగా హాజరవడమే మజ్లిస్ హామీ**

ప్రజలు పిలవడమే ఆలస్యం వెంటనే అక్కడికి చేరుకుంటామని.. పెళ్లి వేడుకలకు సైతం పిలిచినా, పిలవకపోయినా వెళ్లి వధూవరులను ఆశీర్వదిస్తుంటారని ఆసద్ మొదటి హామీగా ప్రకటించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా అదుకునేందుకు కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలు వెంటనే అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని ఎంపీ వెల్లడించారు. ఇలా నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నం దేశంలో ఏ పార్టీ చేయదని.. కానీ తాము చెప్పిందే చేస్తామని, చేసేదే చెబుతామని ఆ పార్టీ నేత అసద్ భరోసా ఇచ్చారు.

## దళిత కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవద్దు

- నెల రోజుల్లో అధికారం కాంగ్రెస్ పార్టీదే..
- ధైర్యంగా ఉండాలన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కేసీఆర్ మోసపూరిత వాగ్ధానాలతో దళిత గిరిజన కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో భట్టి మీడియాతో మాట్లాడుతూ...''పాలకులు ప్రజల బాగోగుల గురించి ఆలోచించాలి. బలహీనమైన వర్గ ప్రజలు ఏమైనా పర్వాలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం అనుకుంటుంది. దళిత, గిరిజన, మైనార్టీ బలహీన వర్గాలు 92 శాతం రాష్ట్రంలో ఉన్నారు. మీరు సీఎం కావడానికి మొదటగా దళిత ముఖ్యమంత్రి అని కేసీఆర్ కలల ప్రపంచం సృష్టించారు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత బంధు ఇస్తామన్నారు. ఇవేమీ ఇవ్వలేదు. బడ్జెట్‌లో 17,700 కోట్లు లెక్కలు చూపించారు. కనీసం 300 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఈ రోజు ఆదిలాబాద్ జిల్లాలో రమాకాంత్ బోధ్ మండలంలో దళిత బంధు రాక ఆత్మహత్య చేసుకున్నాడు. నా ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణామంటూ లేఖ రాసి చనిపోయారు. రాజ్యాధికారం కోసం కేసీఆర్ ఎన్ని లక్షల మంది జీవితాలతో ఆడుకుంటావ్. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయడం లేదు '' అని భట్టి విక్రమార్క తెలిపారు.



**నెలరోజుల్లో అధికారం మనదే..**

''తెలంగాణ కోసం కన్న కలలు నెరవేరలేదు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే మీ కలలను నిజం చేస్తుంది. దొరల తెలంగాణ పోయి ప్రజల తెలంగాణ తీసుకొస్తామని ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారు. దళిత గిరిజన కుటుంబాలకు విజ్ఞప్తి.. ఇకపైనా ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. నెల రోజులు కొట్లాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకుందాం. రమాకాంత్ సూసైడ్ నోట్‌పై విచారణ జరిపించాలి. వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. ముఖ్యమంత్రి, కొడుకు, కూతురు, అల్లుడు రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు'' అని భట్టి విక్రమార్క మండిపడ్డారు.





# 'అన్నీ నేనే అనే సీఎం తీరుతోనే సమస్యలు'

- తెలంగాణ జనసమితి చీఫ్ ప్రొ. కోదండరాం
- కాళేశ్వరం వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలి
- అధికార దుర్వినియోగానికి 'కాళేశ్వరం' సాక్ష్యం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** క్వాలిటీ లేక, డిజైన్ లోపంతో కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిందని, ఈ ప్రాజెక్టు వ్యవహారంలో కేసీఆర్‌ను జైలుకు పంపాలని టీజేఎస్ చీఫ్ , ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'కుంగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజ్‌లకు పరిష్కార మార్గాలు ఏమిటి?' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. హాజరైన కోదండరాం మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు అటు ప్రజల్లో, ఇటు రాజకీయ పార్టీల్లో ఎన్నో అనుమానాలున్నాయని, ఆ వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని, లేదంటే మేమే బయటపెడతామని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డ్యామ్ సేఫ్టీ రిపోర్ట్ బయట పెట్టాలని, ప్రాజెక్టు అద్భుతాలపై రాష్ట్ర ప్రభుత్వం తన ప్రగల్భాలు ఆపాలన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టులు దృఢంగా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఏమైంది..? అధికార దుర్వినియోగం కారణంగా కనిపిస్తోందని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. గిన్నీస్ రికార్డు కోసమే కాళేశ్వరం కట్టారన్న కోదండరాం.. అన్నీ నేనే అనే ముఖ్యమంత్రి వైఖరితోనే రాష్ట్రానికి సమస్యలు వస్తున్నాయని విమర్శించారు.

అనంతరం రిటైర్డ్ ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డి, రిటైర్డ్‌చీఫ్ ఇంజినీర్ నర్సింహారావు, సీనియర్ జర్నలిస్ట్‌విజయసారథిరెడ్డి, రిటైర్డ్‌ఇంజనీర్లు రవీందర్‌రెడ్డి,రఘుమారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సోషల్‌మీడియా ఫోరం ప్రెసిడెంట్ దేశాయ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. '' కాళేశ్వరం ప్రాజెక్టు పై సమగ్ర దర్యాప్తు జరగాలి. ప్రాజెక్టు లోపాల పై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి.'' రౌండ్‌టేబుల్‌మీటింగ్‌లో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు అధ్యయన వేదిక అధ్యక్షుడు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాధిక్, ట్రెజరర్ వేల్పుల సురేశ్, రిటైర్డ్ ఇంజినీర్లు, మేధావులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# కాంగ్రెస్ అండ ఉండగా బిఆర్ఎస్ ఎందుకు దండగా

- ప్రజల్లో బిఆర్ఎస్ పై తీవ్ర వ్యతిరేకత ఎవరి నోటా విన్నా కాంగ్రెస్ దే గెలుపు బాట
- పేదల కష్టసుఖాల్లో ఉండే పాయం వెంటనే పినపాక ప్రజలు
- కెసిఆర్ పెట్టిన పథకాలు పేదలకి అందని ద్రాక్షల ఉన్నాయి
- జనరల్ బాడీ సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో జనరల్ బాడీ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ పథకం, యువ వికాసం, కింద 5 లక్షల విద్య భరోసా కార్డు కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తుందని అన్నారు. అనంతరం హస్తం గూటికి చేరిన 70 కుటుంబాలకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.బిఆర్ఎస్ ప్రకభుత్వానికి ఇంకా మిగిలింది 27 రోజులు మాత్రమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు ఇసుక దందాలు చేసుకొని అక్రమంగా డబ్బును సంపాదించిన మదంతో సోషల్ మీడియాలో సొల్లు చెప్తూ అభివృద్ధి చేశానని కానీ ఎక్కడ చూసిన అభివృద్ధి జాడ కనపడలేదని సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడం తప్ప అభివృద్ధి చేయడం చేతకాని స్థానిక ఎమ్మెల్యే ఎందుకని ఆయన ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలోపినపాక నియోజకవర్గం కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు,పినపాక వర్కింగ్ ప్రెసిడెంట్ బిరం సుధాకర్ రెడ్డి, అశ్వాపురం ఎంపీపీ శ్రీమతి ముత్తినేని సుజాత, 1 బోళ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, మహిళనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గాల,కబరస్తాల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

**నేరేడుచర్ల విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో ఈద్గాల, కబరస్తాల అభివృద్ధి బిఆర్ యస్ తోనే సాధ్యమని టౌన్ మైనార్టీ నాయకుల తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో లో మైనార్టీ నాయకుల అధ్యక్షతన జరిగిన మైనార్టీ మీటింగ్లో బిఆర్ యస్ పార్టీ పట్టణ ఎన్నికల కన్వీనర్ గా హుస్సేన్ నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ మైనార్టీ సోదరులకు షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు వల్ల మైనార్టీల అభివృద్ధికి పెద్ద పీట వేశారని కొనియాడారు. నియోజకవర్గంలో శానంపూడి సైదిరెడ్డి సహకారంతోనే ఈద్గాల,కబరస్తాల అభివృద్ధి చేస్తున్నటువంటి ఘనత సైదిరెడ్డి కే దక్కుతుందన్నారు. మైనార్టీ సోదరులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అత్యధికంగా ఓట్లతో గెలవటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు భాష,కరీముల్లా షహనాజ్,పట్టణ ఎన్నికల ఇన్చార్జి మన్సూర్ అలీ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు అరిబండ సురేష్,ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు,వల్లంశెట్ల రమేష్ బాబు, టౌన్ మైనార్టీ అధ్యక్షులు బషీర్, జానీ,సైదా,అప్సర్,కాసిం,యూనుస్ ఖదీర్,లతీఫ్,నబి తదితరులు పాల్గొన్నారు.



## గుడిసె వాసులకు అండగా సీపీఐ

**నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి**

**మహబూబాబాద్ విశాల భారతి:** ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి కాలనీ అభివృద్ధికి అండగా ఉండే పార్టీకి ఎన్నికలలో సిపిఐ మద్దతు ఉంటుందని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రం శివారులోని సిపిఐ భూ పోరాట వాసులతో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులను, 57 ఏళ్లకే పెన్షన్, ఇంటికో ఉద్యోగం లాంటి వాగ్దానాలను అటకెక్కించి ఎన్నికల వాగ్దానాలను మరిచి, అభివృద్ధి పేరిట దళితుల భూములను బలవంతంగా గుంజుకున్న కేసీఆర్ ప్రభుత్వానికి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. యువతకు ఉపాధి, పేదలకు సంక్షేమం, కార్మికుల హక్కులను కాపాడుతూ, పారదర్శక పాలన అందిస్తూ పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరి చేస్తానన్న పార్టీలకే ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నే వెంకన్న, దైద నితిన్, కురాకుల వీరన్న, గుట్టయ్య, కొప్పుల హేమలత, నక్క ఉమా, అచ్చమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మిమి క్రాఫ్ట్స్ ను సందర్శించిన విదేశీయులు

**చౌటుప్పల్ విశాల భారతి:** మల్కాపురంలోని మిమి క్రాఫ్ట్స్ ను సందర్శించి హస్త కళలను పరిశీలించిన విదేశీయులు, మరియు హస్త కళ వస్త్రాలను పరిశీలించిన విదేశీయులు. తదానంతరం వారు మాట్లాడుతూ భారతీయ హస్తకళలు బాగున్నాయని, కళాకారుల పనితనం ప్రశంసనీయమైన అమెరికా దేశీయులు తెలిపారు. చౌటుప్పల్ మండలం మల్కాపురం టెక్స్ టైల్ పార్కు లోని మిమి క్రాఫ్ట్స్ ను వారు శుక్రవారం సందర్శించారు. వారికి ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణ మూర్తి, నిర్వాహకురాలు పుష్పలత స్వాగతం పలికి సన్మానించారు. ప్రాచీనమైన హస్తకళల ను నవీకరించి స్క్రీన్, బ్లాక్, బాతిక్, బ్లాక్ ప్రింటింగ్ తో వస్త్రాలను తయారు చేస్తున్నట్లు వారు విదేశీయులకు వివరించారు. ఇక్కడ వస్త్రాల తయారీ పద్ధతులు వారు పరిశీలించారు. ఇక్కడి నుంచి కొయ్యలగూడెం వెళ్లి ప్రకృతి రంగులు అద్దే విధానాన్ని మగ్గం పై వస్త్రం నేయడాన్ని చేనేత కళాకారుడు దుద్యల శంకర్ ఇంటిలో చూశారు. ఈ సందర్భనలో అమెరికా దేశీయులు ఇవియా, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం తెలంగాణ

- కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి
- కెసిఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష



**చిట్యాల విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాలలోని తన గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన శ్రీరామరక్ష అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు నీళ్లు నియామకాలు నిధులలో జరుగుతున్న అన్యాయాన్ని చూసిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాటం చేసి సాధించి అభివృద్ధి చేశారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా గతపది సంవత్సరాల్లో చాలా అభివృద్ధి చెందింది. దేశం గర్వించే విధంగా యాదాద్రి ఆలయాన్ని నిర్మించిన ఘనత కెసిఆర్ కి దక్కిందని దామరచర్లలో యాదాద్రి థర్మల్ పవార్ ప్రాజెక్టు జిల్లాకే తలమానికంగా నిలుస్తోంది. కాళేశ్వరం బ్యారేజ్ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధికోసం కోడిగుడ్డు మీద ఈకలు పీకే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ తప్పుడు వైఖరి కారణంగా తెలంగాణ రాష్టానికి అపకీర్తి వచ్చేలా ఉంది. రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి ప్రాజెక్టు అంటే ఏమిటి వ్యవసాయం అంటే ఏమిటి అసలు ఏమి తెలుసన్నారు. జలయజ్ఞం పేరుతో ధనాన్ని ధన యజ్ఞం చేసిన వాళ్ళు ప్రతిష్టాత్మకంగా కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాట్లాడటం విడ్డురంగా ఉంది.మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వంనే ఏర్పడుతుంది.కాంగ్రెస్ నేతలకు మళ్ళీ అవకాశం ఇస్తే రాష్టాన్ని అధోగతిపాలు చేస్తారు. అధికారంలోకి రాకముందే కాంగ్రెస్ లో అరడజను మంది నేను సీఎం అంటే నేనే అంటూ కొట్టుకు చస్తున్నారని ఎద్దేవా చేశారు.రాజకీయాల్లో వ్యక్తి గత విమర్శలు చేసుకోవడం కరెక్ట్ కాదని భావి తరాలకు ఆదర్శంగా నేటి రాజకీయ నాయకులు నిలవాలన్నారు.




## అమరుల ఆశయ సాధనకై పోరాడదాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే బాబన్న యాస వెంకటనారాయణ పిలుపు

**మహబూబాబాద్ విశాల భారతి:** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎస్కే బాబన్న యాస వెంకటనారాయణ లు పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బంజర గ్రామంలోని కామ్రేడ్ నున్న పుల్లయ్య మలిగిరెడ్డి ప్రతాపరెడ్డి స్తూపం పైన గ్రామ నాయకులు రామ్ దేని లక్ష్మణరావు హనుమయ జెండా ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు నున్న ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఎస్కే బాబన్న, యాస వెంకటనారాయణ లు మాట్లాడుతూ... విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహించు కుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం తుద కంట ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు కుక్కమూడి యాకన్న, నాగు బండి భాస్కర్ , చిన్నం వెంకన్న చింతల సత్యం చింతల వాసయ్య గుండు నాగయ్య బిక్షపతి వెంకటేష్ నాయని వీరన్న అనిత కల్పన మునిత గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మ్యూనిస్టులతోనే మన్యానికి మనుగడ

- సిపిఐఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- సిపిఐఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు

**భద్రాచలం విశాల భారతి:** దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాద ఉన్మాద సంస్కృతి భద్రాచలం ఏజెన్సీలో విస్తరించకుండా ఉండటంతో పాటు భద్రాచలం నియోజకవర్గం అవినీతి రహిత అభివృద్ధి కోసం సిపిఐ ఎం పార్టీ అభ్యర్థిని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించాలని సిపిఐఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు కోరారు.శుక్రవారం నాడు స్థానిక చందర్రావు భవనంలో "ఎన్నికల వ్యూహాలు", "ఎత్తుగడలు" అనే అంశంపై జరిగిన స్టడీ సర్కిల్ కి ఆయన ముఖ్య వక్తగా వచ్చి ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం సిపిఐ ఎం పాలనలోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.2009వ సంవత్సరంలో కూడా ఒక్క అవకాశం అంటూ అధికార పార్టీకే అధికారం ఉంటే అభివృద్ధి చేస్తుందని మాయమాటలు చెప్పి పదవిలోకి వచ్చిన వారు భద్రాచలం నియోజకవర్గం ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బందులు గురిచేశారో ఈ ప్రాంత ప్రజలు మరువకూడదని కోరారు. భద్రాచలం ఎమ్మెల్యేలుగా సున్నం రాజయ్య కుంజా బుజ్జి పార్లమెంటు సభ్యులుగా మీడియం బాబురావు పదవీకాలంలో భద్రాచలం నియోజవర్గం విద్య వైద్యం విద్యుత్ తాగు సాగునీరు రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగింది అని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న భద్రాచలం మన్యంలో మతోన్మాద చిచ్చులు పెట్టేందుకు బిజెపి దాని అనుబంధ బిఆర్ఎస్ పార్టీలు చూస్తున్నాయని ఆ పార్టీల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ స్టడీ సర్కిల్ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా జిల్లా కమిటీ సభ్యురాలు మలపాటి రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకటరామారావు నాదెండ్ల లీలావతి సంతోష్ కుమార్ సభ్యులు లక్ష్మణ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు



## మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్

**చిట్యాల విశాలభారతి:** బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందారని కాంగ్రెస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 19, 26, 27 వ వార్డులో పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు కోల్లా. లక్ష్మీ ప్రసన్న, కోటిరెడ్డి, షాబుద్దీన భారీగా జన సమీకరణ చేసి పద్మావతి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 19,26,27 వార్డులో ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీ పథకాలను కర పత్రాలు పంచుతూ ప్రజలందరికీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా హామీలను అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను గత తొమ్మిదేళ్లుగా మోసం చేసిందన్నారు. కోదాడలో గంజాయితో యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు గల్లీ, గల్లీకి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలను మత్తులో ముంచి తెలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహబూబ్ జానీ, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పారా సీతయ్య, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షమ్మీ, జబ్బార్, బషీర్, డేగ శ్రీధర్, బాగ్దద్, బజాన్, అంబడికర్ర శ్రీను, కర్రీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

**మహబూబాబాద్ విశాల భారతి:** విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను అడుగడుగునా నిలదీయాలని ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీలు మేనిఫెస్టోలో చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. బయ్యారం మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదని అందరికీ సమాన విద్యను అందిస్తూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను యువతను మోసం చేసి మోసపూరిత హామీలతో ఎన్నికలకి వస్తున్నాం బిఆర్ఎస్ ను ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 5000 కోట్లు పెండింగ్స్ స్కాలర్షిప్ లు ఉన్న విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పాఠశాలలు శిధిలావస్థ లో ఉన్నవాటి గురించి కనీసం పట్టించుకోవడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు గణేష్, భాస్కర్, అనిల్, సాయి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.


## రిటర్నింగ్ అధికారి కార్యాలయం ప్రారంభం

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్ విశాల భారతి:** జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ సంబంధించిన నామినేషన్లు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం ఉదయం పదకొండు గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరగనున్నవి అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గం సంబంధించి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మరిపెడ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్లను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ రిటర్నింగ్ అధికారి అలివేలు పోలీస్ అధికారులు ఎన్నికల అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మైనారిటీల హామీలను నేరవేర్చాలి



**జఫర్ గడ్ విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చినప్పటి నుండి మైనార్టీలను ఏ విధంగా ఆదుకోలేదని ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి మైనార్టీలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జఫర్గడ్ మండల అధ్యక్షులు ఎండీ. ముక్తర్ ఆలీ ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి మైనారిటీలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. నేడు కడియం బంధువు ఎండీ. నజీర్ జఫర్గడ్ కు వచ్చి మైనారిటీలను ప్రలోబాలకు గురి చేస్తున్నారని తెలిపారు. మైనార్టీలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ఇప్పటివరకు మైనార్టీలకు జఫర్గడ్ మండల వ్యాప్తంగా ఏలాంటి రుణాలు సైతం రాలేదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో పని చేసిన మైనారిటీలకు మాత్రమే మైనార్టీ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అదేవిధంగా కొన్ని రోజుల క్రితం మైనార్టీ బంధు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వం జఫర్గడ్ మండలంలో ఉన్న దాదాపు 5 వేల మందికి మైనారిటీ బంధు అమలు చేయలేదని విమర్శించారు. ఇంతక ముందు ఉన్న మైనారిటీ రిజర్వేషన్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ తొలగించడం మైనారిటీలను కించపరిచినట్లే అని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా కనిపించాని మైనార్టీలు ఇప్పుడు ఓట్ల కోసం కనిపిస్తున్నారా అని మండిపడ్డారు.

మిగతా 4 లో







# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే వేముల
- బిఆర్ఎస్ పార్టీతో బాధపడ్డ వారే శక్తులయ్యారు
- వీరేశం ని అధిక మెజార్టీతో గెలిపించాలి - కైలాష్
- నామినేషన్ పత్రాలపై సంతకం చేసిన వేముల

**చిట్యాల,విశాలభారతి:**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం లో ని పిట్టంపల్లి, ఏపూర్, పేరపల్లి గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పాల్గొని మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు విసిగి వేజారి పోయారని అభివృద్ధి పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ ని గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి కడుతున్న పన్నులను తిరిగి ప్రజలకే పథకాల ద్వారా కాంగ్రెస్ పార్టీ పంచుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల పేరుతో, పథకాల పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇల్లు అందించారని తెలంగాణ ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల పంపిణీలో విఫలమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీతో బాధపడ్డ వ్యక్తులే ఒక శక్తులై ఈరోజు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ ఎన్నికల్లో మనం అందరం కలిసి కోమటిరెడ్డి బ్రదర్స్ వైబ్రేషన్ ఏ విధంగా ఉంటదో చూపించాలని ప్రతి ఒక్కరికి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 06 గ్యారంటీ స్కీమ్ ల గూర్చి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటువేసెల కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పున్న కైలాస నేత మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో నా అనే వాళ్ళు దగ్గరికి రాకున్నా నేనున్నానంటూ సేవ చేసి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు వేముల వీరేశం అని ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అనంతరం ఏఐసిసి మెంబర్ భువనగిరి పార్లమెంట్ అబ్జర్వర్ శాంతా పిలిప్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే ఇచ్చే బహుమానం అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పేరేపల్లి గ్రామంలో నామినేషన్ పత్రాలపై తొలి సంతకాన్ని పెట్టి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం ఏపూర్ గ్రామం కి చెందిన పలు పార్టీలకి చెందిన నాయకులు 3 గ్రామాల నుండి దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎపుర్ మాజీ సర్పంచ్ ఉప్పుల అంజయ్య, గోపగోని సత్యనారాయణ, ఎల్లంకి శంకరయ్య, బండ సురేష్, ఐతగాని స్వామి, ఓయూ జెఏసి నాయకుడు నర్సింహా, బాతరాజు శ్రీను, ఏరసాని సైదులు, తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలా పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పెరెపల్లి సర్పంచ్ అంతటి వెంకటేష్ గౌడ్ వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, తాళ్ళవెల్లం సర్పంచ్ జనగాం రవీందర్, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, ఎలికట్టే డైరీ చైర్మన్ గుత్తా యాదిగిరి రెడ్డి, ఏపూర్ ఉప సర్పంచ్ సుర్గి లింగస్వామి, రామన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, ఆవుల యాదయ్య, అందే రాములు గ్రామ శాఖ అధ్యక్షులు మేడి కృష్ణయ్య, పాలెం కృష్ణయ్య గౌడ్, కొలను జనార్దన్ రెడ్డి, నారగోని దుర్గయ్య, సామరామిరెడ్డి, గుమ్మి కృష్ణారెడ్డి, తాటి సరోజన రవీందర్, వలిగొండ లక్ష్మయ్య,తాటి సోమ లింగయ్య, నీలకంఠ నరేష్, నాగంపల్లి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపై ప్రచారం

**నడిగూడెం విశాలభారతి:** తెలంగాణ ప్రజలకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలో ని శ్రీరంగాపురం, చెన్న కేశవాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, కటికల పుల్లయ్య, గ్రామ వర్కింగ్ కమిటీ లంజపల్లి సైదులుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లపై ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో కేశవాపురం ఉప సర్పంచ్ అనంతల ఉపేందర్, నాయకులు అల్లు ప్రసాద్, నాగేళ్ళి నాగరాజు , చాపల సత్యం, పందుల శ్రీను, లంజపల్లి వీరబాబు, చిర్ర వెంకన్న, రాంబాబు, సైదులు, జాన్, పుల్లయ్య, సుబ్బారావు, అర్జున్ రావు, సంకోజు జానయ్య, పేరెల్లి బాబు, మేకల కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో వైన్ షాప్ సీజ్

నడిగూడెంలో వైన్ షాప్ సీజ్




**నడిగూడెం విశాలభారతి:** మండల కేంద్రంలో గల సునీత వైన్ షాపును సీజ్ చేసినట్లు కోదాడ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని సునీత వైన్ షాపులో ఎక్సైజ్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించగా ప్రగతి వైన్ షాప్ కు సంబంధించిన మద్యం సీసాలు సునీత వైన్ షాప్ లో ఉన్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతర వైన్ షాప్ కు సంబంధించిన 90 మద్యం సీసాలను సునీత వైన్ షాప్ నందు నిల్వచేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందున సునీత వైన్ షాప్ ను సీజ్ చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. తనిఖీలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**పాలకుర్తి విశాల భారతి:** అనారోగ్య కారణంతో ఓ వ్యక్తి మృతి చెందగా శుక్రవారం ఆయన కుటుంబానికి వాటర్ షెడ్ కమిటీ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన కంజర్ల ఉప్పలయ్య కడుపు నొప్పితో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. కుటుంబ పెద్ద మృతితో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి దుర్గా భవాని వాటర్ షెడ్ కమిటీ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తామని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. వాటర్ షెడ్ కమిటీలోని సభ్యులకు ఎలాంటి కష్టమొచ్చినా ఆదుకోవడానికి కమిటీ ఎల్లవేళలా ముందుంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ కమిటీ బాధ్యులు ఏలూరి కృష్ణమూర్తి, ఏలూరి యాకన్న, గుగులోతు దేవోజీ, వేల్పుల దేవరాజు, కసిరబోయిన కృష్ణమూర్తి, మారుతూడు సోమయ్య, పసులాది రాజు, పసులాది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్జర్లలో సత్యవతి అనుచరులకు బుజ్జగింపుల

వర్గాలు వద్దు కలిసి పని చేయాలి

**మహబూబాబాద్ విశాల భారతి:** డోర్నకల్ నియోజకవర్గంలో సత్యవతి, రెడ్యానాయక్ వర్గీయుల మధ్య అలక వీడేనా అనే అందేహాలు వస్తున్నాయి. నియోజకవర్గంలో ఇరువర్గీయుల మధ్య పచ్చగడ్డివేస్తే బగ్గుమనే రీతిలో వర్గపోరు కొన్నేల్లుగా కొనసాగుతుంది. స్వరాష్ట్రంలో ఇద్దరు ఒకే గూటికి చేరిన వర్గపోరు వీడలేదు. ఏదో ఒక సంధ్భంలో ఒకరి నొకరు ఎదురు పడ్డప్పుడు నువ్వా, నేనా అన్నట్లుగా మోహం చాటేస్తు వెల్లారు. మంత్రి వర్గంలో చోటు దక్కింది. ఆ సమయంలో సత్యవతిని కనీసం రెడ్యానాయక్ మందలించలేదని, దీంతో వారి మధ్య ఉన్న వర్గపోరు గట్టిగా పెరిగింది. గడిచిన ఏళ్ల పాలనలో ఇరువర్గీయులు మోహం చాటేసుకున్నారు. గత ఎన్నికల్లో, ప్రస్తుత ఎన్నికల్లో డోర్నకల్ నుండి ఇద్దరూ నేతలు పోటీ పడ్డారు. అధిష్ఠానం రెడ్యానాయక్ టికెట్ ప్రకటించి బీ ఫామ్ ఇచ్చారు. ఏది ఏమైనా సరే భారాస అభ్యర్థి రెడ్యానాయక్ ని అధిక మెజార్టీ తో గెలిపించాలని అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చారు. దీంతో శుక్రవారం మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో మంత్రి సత్యవతి, భారాస జిల్లా అధ్యక్షురాలు, ఎంపి మాలోత్ కవిత, ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ తో కలిసి తమ అనుచరుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అభ్యంతరాలు, అంతరాలు ఉన్న వీడి రాష్ట్ర అధిష్ఠానం ఆదేశాలు పాటించాలని, గౌరవించాలని మంత్రి సత్యవతి తన అనుచరులను బుజ్జగించి నట్లు తెలుస్తోంది. డోర్నకల్ నియోజకవర్గంలో భారాస అభ్యర్థి రెడ్యానాయక్ ని అధిక మెజార్టీ తో గెలిపించాలని, లేనియెడల మంత్రి సత్యవతి వర్గీయులే ఓడించారని తప్పుడు సంకేతాలు అధిష్ఠానం దృష్టికి వెళ్తుందని, అందుకు అభ్యర్దిని గెలిపించాలని మంత్రి తమ వర్గీయులను గట్టిగా కోరినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా తమ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్ ని అత్యధిక మెజార్టీ తో గెలిపించి రాష్ట్ర అధిష్ఠానం దృష్టిలో తమ గౌరవాన్ని పెంచాలని, అభ్యంతరాలు, అంతరాలు వీడి కలిసి పనిచేయాలని మంత్రి సత్యవతి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ గుడుపుడి నవీన్ రావు, కురవి జడ్పీటిసి బండి వెంకటరెడ్డి, నాయకులు శ్రీ రంగారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, కె ఎస్ ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న, అచ్యుత రావు, వెంకన్న, రాంబాబు, తేజావత్ రవీందర్, కుడితి మహేందర్ రెడ్డి, తదితులున్నారు.




## ఎల్జి ఇండియాకా సెలబ్రేషన్

- లక్కీ డ్రా లో 5.16 లక్షల విలువ గల బహుమతిని గెలుపొందిన కామేశ్వర్ రెడ్డి

**కోదాడ విశాల భారతి:** ఎల్ జి కంపెనీ వారు దసరా, దీపావళి పండుగ సందర్భంగా ఇండియా కా సెలబ్రేషన్ లక్కీ డ్రా ఏర్పాటు చేశారు. ఈ లక్కీ డ్రా లో భాగంగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన కామేశ్వర్ రెడ్డి పట్టణంలోని ఆర్ఆర్ అసోసియేట్స్ నందు 21,500 రూపాయల విలువ గల రిఫ్రిజిరేటర్ కొనుగోలు చేశారు. అనంతరం ఇండియా కా సెలబ్రేషన్ లక్కీ డ్రాలో విన్ డ్రీమ్ హోమ్ ప్యాకేజీ లో ఉచితంగా పాల్గొని 5.16 లక్షల విలువగల బహుమతిని గెలుచుకున్నారు. ఈ బహుమతిని బ్రాంచ్ మేనేజర్ కోలా శ్రీధర్ విక్రమ్, మార్కెటింగ్ మేనేజర్ ఎస్ కిరణ్ కుమార్, మార్కెటింగ్ టీం వారు కామేశ్వర్ రెడ్డికి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ అసోసియేషన్ అధినేత వల్లభనేని రామారావు సిబ్బంది పాల్గొన్నారు.



## తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పార్టీకి రాజీనామ

తుంగతుర్తి విశాల భారతి : తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల జలంధర్, వీరబోయిన రాములు, కార్మిక విభాగ కార్యదర్శి అక్కనపల్లి రాములు, బోయిని లింగయ్య, కొమ్మ లింగయ్య,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వ్యక్తిగత కారణాల వల్లనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని మాకు ఎలాంటి ఒత్తిడి లేకుండా మా సొంత నిర్ణయం తీసుకొని రాజీనామా చేస్తున్నాము అని అన్నారు. మా తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని అన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

అలీమ్

**విశాలభారతి,అమనగల్లు:**హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీమ్ అన్నారు.శుక్రవారం అమనగల్లు మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వివరించి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా నాజర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి గెలుపు కోసం విస్తృత ప్రచారం

**పాలకుర్తి విశాలభారతి:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం పాలకుర్తి పట్టణ కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పాలకుర్తి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి పట్టణ రూపురేఖలను మార్చేశారని అన్నారు. పాలకుర్తి పట్టణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. పాలకుర్తి ప్రధాన రోడ్లతో పాటు కాలనీల్లో సీసీ రోడ్లు వేయించారని, అలాగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరిచారని చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటిని అందించారని, సీఎం కేసీఆర్ అండదండలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 43వ బూతు కన్వీనర్లు, నాయకులు కమ్మగాని రమేశ్, కాటబత్తిని రమేశ్, సలేంద్ర సోమన్న, పన్నీరు సారంగపాణి, కమ్మగాని సుధాకర్, ఎనుగుతల అశోక్, ఎండీ మదార్, సలేంద్ర శేఖర్, బొమ్మిశెట్టి కుమార్, శేరు వెంకన్న, ఎండీ రాజ్ మహ్మద్, వంగ అశోక్, చిలువేరు సోమయ్య, ఎండీ తాహిర్, ఎండీ రహీమ్, గాదె నర్సిరెడ్డి, బొమ్మిశెట్టి సుధాకర్, బొమ్మిశెట్టి సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ముసుకు వెంకయ్య ఆశయాలు సాధిస్తాం

బెల్లంకొండ సత్యనారాయణ



**నడిగూడెం విశాలభారతి:** ముసుకు వెంకయ్య ఆశయాల నెరవేరుస్తామని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బృందావనపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ ముసుకు వెంకయ్య 85 గత రాత్రి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం మృతుడి భౌతిక దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముసుకు వెంకయ్య ఒక రజక కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుండి ఎర్ర జెండా పట్టుకుని నేడు మరణించే వరకు ఎర్రజెండా వదలలేదని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, కొండూరు యాలాద్రి, బొల్లి నాగేష్, కొండూరు శ్రీను, కోరట్ల వెంకటేశ్వర్లు,మామిడి కృష్ణ, చాపల నరసింహులు, వారి కుమారులు ముసుగు వీరస్వామి, ముసుకు జానయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన శామల వెంకటేష్

**భువనగిరి విశాల భారతి :** మండలంలోని తాజీపూర్ గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్ తన సొంతనిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఫ్లోరిన్ పాడిన పడకుండా వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు నేటి నుండి ఉచితంగా కార్డు ద్వారా వాటర్ ను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనని నన్ను విజయం వైపు నడిపిస్తుందని తెలిపారు. గత కొంతకాలంగా గ్రామంలో వాటర్ సమస్యను తెలుసుకొని వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ వార్డు మెంబర్లు గంజి సందీప్, బొమ్మరపు కొండలు, పండుగ సారిక కిరణ్, సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్, ఓరుగంటి నాగయ్య, ఉడుత రాజు, రేకల నరసింహ, గుల్లని రాజు, రాంపల్లి మల్లేశం, దేవుని భాస్కర్, కోట గోవర్ధన్, ఎండి యాకూబ్, చంద్రగాని మల్లేశం, బీటుకూరి సురేష్ ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే

# పేదలకు సంక్షేమ పథకాలు

**జహంగీర్ బాబా**

**విశాలభారతి,అమనగల్లు:**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతామని, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జహంగీర్ బాబా అన్నారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా కడ్తాల్ మండల కేంద్రంలోని పలు కాలనీలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్ తో కలసి శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి,కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. మహాలక్ష్మీ పథకం మహిళలకు ప్రతి నెల రూ.2500తో పాటు, రూ.500కే సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. గృహజ్యోతి క్రింద ప్రతి కుటుంబాలనికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా క్రింద ప్రతి రైతుకు ఏడాదికి ఏకరాకు రూ. 15 వేలతో పాటు, కౌలు రైతులకు రూ. 12 వేలు అందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి పాటుపడుతుందని, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్, జంగయ్య, శ్రీకాంత్,యాదగిరి, కర్రోళ్ళ నర్సింహా, కంబాలపల్లి సాయిలు, గుర్రాల జంగయ్య, సిద్దిగారి శ్రీను, ఎర్రోళ్ల దశరథ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలే గెలుపుకు నాంది

**- జైపాల్ యాదవ్**



**విశాలభారతి,అమనగల్లు:** అభివృద్ధి సంక్షేమ పథకాలే తన గెలుపుకు నాంది పలుకుతాయని బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం కడ్తాల మండలంలోని రేఖ్య తాండ గ్రామపంచాయతీలో స్థానిక జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ ను గిరిజనులు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు గుర్తింపు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపిటిసి గోపాల్, మంజుల, చంద్రమౌళి, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, బాలకృష్ణ, నరసింహ, సర్పంచులు హరిచంద్, లక్ష్మి నరసింహ రెడ్డి, కప్లి, బాలాజీ, సులోచన సాయిలు, కృష్ణయ్య, భాగ్యమ్మ, జంగయ్య, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**జైపాల్ యాదవ్ గెలుపే లక్ష్యం**

నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని టిఎస్ఎస్ఓ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మి నివాస్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్, కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి తలకొండపల్లి ఉప్పల వెంకటేష్, మర్యాదపూర్వకంగా వ్యవస్థాపక అధ్యక్షులు BRS రాష్ట్ర నాయకులు మీసాల లక్ష్మి నివాస్ గారు హైదరాబాదులో రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, హైదరాబాద్ ఇన్చార్జ్ క్రాంతి కుమార్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కల్వకుర్తి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, శివ కృష్ణ, దేవదాస్, సుశాంత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి పాలనను అంతం చేసేందుకు

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి

**మధు యాష్కీ**

**విశాలభారతి,ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా తుర్క యాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడా లోని బిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రచారకమిటి చైర్మన్ మధు యాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు యాష్కీ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని,ప్రతి కార్యకర్తల పార్టీకోసం పనిచేసి మన అభ్యర్థులను గేలిపించుకోవాలని కోరారు.ఇబ్రహీంపట్నం లో మాల్ రెడ్డి రంగారెడ్డి,ఎల్బీనగర్ లో మధు యాష్కీ గెలుపొంది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.అవినీతి పాలనను అంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించాలని కార్యకర్తలను కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థి మాల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రేపు ఉదయం దేవాలయం లో పూజలు చేసి ప్రచారం ప్రారంభిస్తామని,ఇబ్రహీంపట్నం లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు.ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే అభ్యర్థి గా అనుకోని పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించాలని అన్నారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ఆచారి**

**విశాలభారతి,అమనగల్లు:** ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు.శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీలోని మూర్తుజాపల్లి, విఠాయిపల్లి ,చంద్రయన్ పల్లి తాండలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ఇంటి ఇంటికి గడపగడపకు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇప్పటికీ ఎన్నో ఉద్యమాలు చేసి ఐదు సార్లు పోటీ చేసి ఓడిపోయానని ఒక్కసారి అవకాశం ఇస్తే కల్వకుర్తి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండే హరిప్రసాద్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కండే సాయి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, బిజెపి తాలూకా కోకన్వీనర్ గోరేటి నరసింహ, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, చెక్కల లక్ష్మణ్, కౌన్సిలర్లు. బిజెపి మండల తాలూకా గ్రామ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బధ్యనాథ్ చౌహాన్**




**విశాలభారతి,ఆమనగల్లు:** పన్ను చెల్లించని అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు సర్కిల్ ఎక్సైజ్ సిఐ బాధ్యనాథ్ చౌహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారము తెలంగాణ రాష్ట్ర ఎన్నికల దృష్ట్యా సుంకము చెల్లించని మద్యం, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం, అదేవిధంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం తెలిసినచో వెంటనే కమిషనర్ కార్యాలయానికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు తెలియజేయాలన్నారు. వెంటనే అక్రమ మద్యం విక్రయించే వారిపై తగు చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు. మద్యం వినియోగదారులు తెలంగాణ రాష్ట్రం కు చెందిన మద్యముగా గుర్తించడానికి velit app డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.



# ఎమ్మెల్యే చిరుమర్తిని గెలిపించాలి

**మున్సిపల్ చైర్మన్**

**చిట్యాల,విశాలభారతి**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలు వార్డుల లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రతులను ప్రజలకు అందజేసి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని. అనేక సంక్షేమ పథకాలు పథకాలు తీసుకొచ్చి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, వనమా వెంకటేశ్వర్లు, మెండే సైదులు ,గుండెబోయిన సైదులు,పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోడిశాలలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్

**హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్ కుమార్.**

**సైదాపూర్,విశాలభారతి:** కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. మండలంలోని గోడిశాల గ్రామంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ గ్రా మాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాద చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని,వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకో వాలని సూచించారు. ఈ ఎన్నికలలో ఎలాంటి అరాచకాలకు పాల్పడవద్దని ప్రజల సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ శంకరపట్నం ఎస్ఐ లు జన్ను ఆరోగ్యం లక్ష్మారెడ్డి పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రధాతను గెలిపించండి

**కసిరెడ్డి మాధవి రెడ్డి**

**విశాలభారతి,అమనగల్లు :**కల్వకుర్తి నియోజకవర్గం సంక్షేమనికి నిరంతరం శ్రామిస్తున్న అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలం గౌరీపల్లి తాండ శుక్రవారం సాయంత్రం నాయకులు.కార్యకర్తలు. మహిళలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు,కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తు కు ఓటు వేయాలని కోరారు,తెలంగాణ ప్రభుత్వం లో కల్వకుర్తి నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని విద్యా, వైద్యం,సాగునీరు రంగలల్లో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని ఆమె పేర్కొన్నారు, నియోజకవర్గ అభివృద్ధి కోసమే కసిరెడ్డి నారాయణ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ఆయనకు మనం అందరం అండగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు




# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డి ఆర్ డి వో కాళిందిని
- మిల్లింగ్ విధానం పరిశీలన

**నకిరేకల్,విశాలభారతి:**రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి కాళిందిని కోరారు. కట్టంగూర్ మండలం అయిటిపాముల, కొత్తపేట లోని గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, కేతెపల్లి లోని రైస్ మిల్లులని డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, సిఎస్సి డిఎం నాగేశ్వరావు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలలో రికార్డ్స్ కొనుగోలు విధానం, ధాన్యం తరలింపుని మిల్లింగ్ విధానం పరిశీలించారు.ఈ సందర్భంగా కాళిందిని మాట్లాడుతూ రైతులు తాలు, తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలుని వేగవంతం చేసి రైతులకి ఇబ్బందులు కలుగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. మిల్లులోకి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు మి ప్రక్రియను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం చేయాలని సూచించారు.

# జానారెడ్డి కుమారుడి ఇంటిపై ఐటీ కన్ను..

- విప్సర్‌వ్యాలీలో ఉన్న రఘువీర్‌ఇంట్లో సోదాలు
- కేఎల్ఆర్, పారిజాత ఇండ్లలో.. కొనసాగిన తనిఖీలు



**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ జరుగుతున్న ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ప్రత్యేకించి కాంగ్రెస్ నేతల్ని లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఆదాయపన్ను శాఖ దాడులు రాజకీయపరమైన చర్చకు దారి తీస్తున్నాయి. గురువారం ఉదయం మొదలైన ఐటీ సోదాలు అర్ధరాత్రి దాకా జరగ్గా.. శుక్రవారం కూడా కొనసాగాయి. పలు బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు నగరంలో, నగర శివారుల్లో కాంగ్రెస్ నేతలకు సంబంధించిన 18 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. విప్సర్ వ్యాలీలో ఉన్న సీనియర్ నేత జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి ఇంట ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. సాయంత్రం వరకు ఈ సోదాలు కొనసాగాయి. మరోవైపు నిన్న అర్ధరాత్రి దాకా మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ఇల్లు, ఆఫీసుల్లో సోదాలు నిర్వహించిన అధికారులు.. ఉదయం మరోసారి చేపట్టారు. నార్సింగ్‌లోని ఇంటితో పాటు మదాపూర్‌లోని కేఎల్ఆర్ హెడ్‌క్వార్టర్స్ తనిఖీలు చేశారు. బడంగ్ పేట్ మేయర్ పారిజాతం ఇంట అర్ధరాత్రి దాకా ఐటీ సోదాలు కొనసాగాయి. ఈ క్రమంలో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న అధికారులు.. 6వ తేదీన తమ ఎదుట హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. మరోవైపు కాంగ్రెస్ సీనియర్‌నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గరి బంధువుల ఇళ్లలో కూడా నిన్న ఆదాయపన్ను శాఖ సోదాలు కొనసాగాయి.



# అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలి

**ఎన్నికల ఇంచార్జీ,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**విశాల భారతి ,అమనగల్లు:**ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని ఇలాంటి పార్టీని మూడవ సారి అధికారం లోకి తీసుకరావాల్సిన భాద్యత మనపైన ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్,ఎన్నికల ఇంచార్జీ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మాడ్గుల మండలం నాగిళ్ల ,ఫిరోజ్ నగర్ ,కొర్ర తండా ,కాట్రగాని తండా,గుడి తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు .ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైతుందని,మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు .కల్వకుర్తి లో కూడా జైపాల్ యాదవ్ గెలిపించినట్లైతే అభివృద్ధిలో దూసుకుపోయే అవకాశం ఉంటుందని చెప్పారు .కావున నియోజకవర్గ ప్రజలందరు తమ అమూల్యమైన ఓటు కారు గుర్తు పై వేసి అఖండ మెజారిటీ తో జైపాల్ యాదవ్ గెలిపించాలని కోరారు .ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపిపి శంకర్ నాయక్ ,సర్పంచులు రమేష్ రెడ్డి,అంబాలా జంగయ్య ,కృష్ణారెడ్డి ,మాజీ ఎంపిటిసి సత్తయ్య ,నాయకులు లాలయ్య గౌడ్ ,డాక్టర్ రామ్ రెడ్డి ,గౌరవరం విష్ణు వర్ధన్ రెడ్డి ,వెంకటేశ్వర రావు,బట్టు ధర్మారెడ్డి,జెల్ల యాదయ్య , మార్కెట్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ ,చలమంద గౌడ్,రాజు గౌడ్ ,చెన్నయ్య ,బందెల జగన్ యాదయ్య ,బట్టు భూపతి రెడ్డి ,వెంకటయ్య గౌడ్ ,మాజీ సర్పంచ్ బండ నర్సింహా ,పులికంటి మహేష్ ,వడ్డేమోని యాదయ్య,పల్లేటి చంద్రయ్య ,నాగిళ్ల మహేష్ ,బన్నె వరుణ్,లక్పతి ,బాలు నాయక్,పురుషోత్తం, డాక్టర్ వెంకటేష్, బండ శీను, బండ రమేష్, వడ్డేమోని చింటూ, బండ శ్రీశైలం, చాట్ల జంగయ్య, చాట్ల మహేష్, చాట్ల సురేష్, మేడ నరసింహ, పులికంటి నరసింహ, పులికంటి జంగయ్య, శ్రీకాంత్, నరసింహ, చాట్ల వెంకటయ్య, గుండమాల కర్ణాకర్, నక్కెర జంగయ్య, కలకొండ సత్యం, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ....

# 6+6 భద్రత కల్పించండి..

- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి డీజీపీకి లేఖ
- కోర్టు ఆదేశాల మేరకు సెక్యూరిటీ పెంచాలని డిమాండ్



**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 6+6 సెక్యూరిటీ కల్పించాలని రాష్ట్ర డీజీపీకి శుక్రవారం ఆయన లేఖ రాశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం తనకు భద్రతను పెంచాలని ఆయన లేఖలో కోరారు. ఎన్నికల ముగిసే వరకు తనకు భద్రత కల్పిస్తామని హైకోర్టు చెప్పినా సెక్యూరిటీ కల్పించడం లేదన్నారు. హైకోర్టులో మాత్రం భారీగా సిబ్బందితో సెక్యూరిటీ కల్పిస్తున్నామని పోలీసులు తప్పుడు వాదనలు చేశారని గుర్తు చేశారు. దీనికి తోడుగా గత జూలైలో తనకు ఉన్న 2+2 భద్రతను కూడా వెనక్కి తీసుకున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం తనకు వెంటనే 6+6 భద్రత కల్పించాలని డీజీపీని కోరారు. లేదంటే కంటెంట్ ఆఫ్ ద కోర్టు కింద కేసు వేస్తానని డీజీపీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ సెక్యూరిటీ పెంచకుంటే తానూ మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర మంతటా పర్యటించాల్సి రావడంతో తనకు భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలను మాత్రమే తాను అమలు చేయాలని కోరుతున్నట్లు రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మరోవైపు మొన్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రచారానికి వెళ్లిన సమయంలో ఆయనపై రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దాంతో రేవంత్‌రెడ్డి కూడా వరుసగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉంది. మరి రేవంత్‌లేఖపై డీజీపీ స్పందిస్తారా..? లేదా చూడాలి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily
శనివారం,
04.11. 2023
హైదరాబాద్



# 'భారతీయుడు 2' ఇంట్రో గ్లింప్స్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'ఇండియన్' చిత్రాన్ని 'భారతీయుడు'గా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు ' భారతీయుడు 2' రూపొందుతోన్న సంగతి తెలిసిందే . శుక్రవారం ఈ సినిమా ఇంట్రో గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. తెలుగులో ఈ గ్లింప్స్‌ను పాన్ ఇండియా స్టార్ డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి రిలీజ్ చేశారు. ' భారతీయుడు 2' ఇంట్రో గ్లింప్స్‌ను గమనిస్తే.. ' భారతీయుడు'లో లంచానికి వ్యతిరేకంగా పోరాడిన వీరశేఖరన్ సేనాపతి ఇండియాలో మళ్లీ తప్పు జరిగితే తాను తిరిగి వస్తానని చెప్పటంతో కథ ముగిసింది. అయితే ఇప్పుడు మళ్లీ దేశంలో లంచ గొండితనం పెరిగిపోతోంది. లంచం లేనిదే అధికారులు ఎవరూ ఏ పనులు చేయటం లేదు. దీంతో సామాన్యుడు బతకటమే కష్టంగా మారింది. అప్పుడు భారతీయులందరూ కమ్ బ్యాక్ ఇండియన్ అంటూ హ్యాష్ ట్యాగ్ క్రియేట్ చేసి మళ్లీ దేశంలోకి భారతీయుడు అడుగు పెట్టాలని రిక్వెస్టులు పంపుతారు. చివరకు వీరశేఖరన్ సేనాపతి ఇండియాలోకి అడుగు పెడతారు. వచ్చిన తర్వాత సేనాపతి ఏం చేశారు..భారతీయుడుకి భయపడి లంచాలు మానేసిన అధికారలు మళ్లీ లంచాలు తీసుకోవటానికి కారణం ఎవరు? పేట్రేగిన లంచం వల్ల దేశంలో ఎలాంటి అల్లకల్లోలాలు జరిగాయి. అనే విషయాలను ఈ గ్లింప్స్‌లో చాలా గ్రాండియర్‌గా చూపించారు డైరెక్టర్ శంకర్. గ్లింప్స్‌లోనే ఈ రేంజ్ గ్రాండియర్‌నెస్ ఉంటే ఇక సినిమాలో ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

# మార్కెట్ లో త్రిష సంచలనానికి కారణం అదే



అందాల త్రిష పేరిప్పుడు ఎక్కడా చూసినా మార్మోగుతోంది. `పొన్నియన్ సెల్వన్` సిరీస్...`లియో` విజయాలతో అమ్మడు హాట్ టాపిక్ గా మారింది. వీటికి తోడు బ్యూటీ విషయంలో అంతకంతకు కవ్వించే స్తుంది. వయసు ముదిరినా అందం మాత్రం తరగలేదు. నవ నాయికలా ఆకట్టుకుంటుంది. దాదాపు రెండు దశాబ్దులుగా ప్రేక్షకుల్ని అలరిస్తుంది. మధ్యలో వరుస పరాజయాలు ఇబ్బంది పెట్టినా? కొత్త నాయికల నుంచి గట్టి పోటీ ఎదురైనా ఎక్కడా నెరవలేదు.

అదే ఆత్మ విశ్వాసంతో నిలబడి అవకాశాలు అందిపుచ్చుకుంది. తాజాగా ఈ ప్రయాణాన్ని ఉద్దేశించి లియో విజయోత్సవంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. `లోకేశ్ కనకరాజ్ నన్ను కలిసినప్పుడు ఏం చెప్పారో? అదే తెరపై ఆవిష్కరించారు. విజయ్ సరసన నటించడం మరిచిపోలేని అనుభవం. స్కూల్లో ఫ్రెండ్స్ కొన్నేళ్ల తర్వాత కలిస్తే ఎలా ఉంటుందో అలాంటి అనుభూతి నాకు కలిగింది. నా కెరీర్‌లో ఎక్కువ చిత్రాలు చేసింది విజయ్‌తోనే.

విజయ్ నెమ్మదితనం.. సింప్లిసిటీ ఆయన విజయానికి కారణం. నా స్నేహితులు విజయ్ తో మళ్లీ ఎప్పుడు సినిమా చేస్తావని కలిసిన ప్రతిసారీ అడుగుతారు. `లియో`తో అది ఇన్నాళ్లకు జరిగింది. 15 ఏళ్ల తర్వాత కూడా మా కాంబినేషన సక్సెస్‌ఫుల్‌గా వర్కవుట్ అయింది. సాధారణంగా హీరోయిన్స్ కి పతనాలు ఎక్కువగా ఉంటాయి. ఇండస్ట్రీలో లాంగ్ లైఫ్ చాలా తక్కువ మందికే ఉంటుంది. ఆ విషయంలో నేను లక్కీ. కొన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా అన్నివేళలా సంతోషంగా ఉండాలి అన్నది నా సంకల్పం. నేను అదే చేసాను. అలా ఉండటం వల్లే నా స్థానాన్ని నిలబెట్టుకుని ఈ స్థాయిలో ఉన్నాను` అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీకి తెలుగులోనూ అవకాశాలు బాగా వస్తున్నాయి. సీనియర్ హీరోల వయసును పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేయగలదు. చిరంజీవి.. నాగార్జు..వెంకటేష్..బాలయ్య లాంటి హీరోలకు మంచి జోడీగా నిలుస్తుంది.

# కింగ్ నాగార్జున రిలీజ్ చేసిన శాంతల చిత్రం నుంచి రెండో పాట

ఇండో అమెరికన్ ఆర్ట్స్ పతాకంపై కె ఎస్ రామారావు గారి సమర్పణలో అమెజాన్ ప్రైమ్ లో బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఫ్యామిలీ మాన్ ఫేమ్ అశ్లేష ఠాకూర్ ప్రధాన పాత్రలో నీహల్ హీరోగా త్రివిక్రమ్ శేషు దర్శకత్వం లో డాక్టర్ ఇర్రంకి సురేష్ నిర్మించిన పీరియడ్ చిత్రం శాంతల. ఈ చిత్రం యొక్క రెండో పాట చెలి మొహమే పాటను హీరో కింగ్ నాగార్జున గారు విడుదల చేశారు. పాటను వీక్షించి నాగార్జున గారు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ మా శాంతల చిత్రం లోని రెండో పాటని హీరో కింగ్ నాగార్జున గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. వారికి మా కృతజ్ఞతలు. చెలి మొహమే పాటను ఎస్ పి బి చరణ్ పాడారు. కృష్ణ కాంత్ గారు సాహిత్యం అందించారు. మా చిత్రం లోని పాటలని ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల అయ్యాయి. హళిబేడు, బేలూరులలో జరిగిన ఒక యదార్ధ కథ ఆధారంగా శాంతల చిత్రం చిత్రీకరించాం. నవంబర్ 17 తారీకు న విడుదల అవుతుంది అని తెలియజేసారు.



# 'మంగళవారం' నుంచి తరుణ్ భాస్కర్ ప్రత్యేక గీతం




'ఆర్ఎక్స్ 100', 'మహాసముద్రం' చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి అజయ్ భూపతి 'A' క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎంతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తోంది. 'మంగళవారం' సినిమాలో యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ 'అప్పడప్పడ తాండ్ర ఆవకాయ తాండ్ర...' అంటూ సాగే ప్రత్యేక గీతం చేశారు. గణేష్ ఎ రాసిన ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. ఈరోజు సాంగ్ లిరికల్ వీడియో విడుదల చేశారు. అజనీష్ లోక్‌నాథ్ బాణీకి తోడు తరుణ్ భాస్కర్ మాసీ గెటప్ 'అప్పడప్పడు తాండ్ర ఆవకాయ తాండ్ర...'లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పాలి. 'అప్పలరాజు పెళ్ళాం... సుబ్బన్నతో సయ్యాట... సుబ్బిగాడి పెళ్ళమేమో... నాగన్నతో కాట్లాట.. నాయుడుగారి తోటలోన తొక్కుడు బిళ్ళాలాట...'అంటూ సాగే కోరస్... 'మొన్నేమో అది జరిగింది నిన్నేమో ఇది జరిగింది' డైలాగ్ వింటే.... పల్లెటూరు వీధుల్లో, పొలం గట్లలో ఫలానా విధంగా జరిగిందంటూ ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటారు. ఆ కథలను పాట రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు అజయ్ భూపతి. పల్లెటూరులో పెరిగిన వాళ్లు చిన్నతనంలో 'అప్పడప్పడు తాండ్ర ఆవకాయ తాండ్ర...' అని ఆటలు ఆడుకుని ఉంటారు. ఆ ఆటకు ఇప్పుడు పాట తోడైంది. దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ ''తరుణ్ భాస్కర్ ఈ సాంగ్ చేయడం ఓ స్పెషల్ అయితే... మాస్ గెటప్, లుంగీలో డాన్స్ చేయడం మరో స్పెషల్. కోనసీమలోని ఓ పల్లెటూరిలో ఈ పాటను చిత్రీకరించారు. సింగిల్ లొకేషన్ కాకుండా... పల్లెటూరి వాతావరణం తెరపై ప్రతిబింబించేలా వివిధ లొకేషన్లలో షూట్ చేశాం. మా మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ ఇరగదీశాడు. సినిమాలోని ఓ మంచి సందర్భంలో ఈ పాట వస్తుంది. పల్లె ప్రజల మధ్య సంభాషణలు, ఊరిలో పరిస్థితులను తెరపై ఆవిష్కరించేలా పాట ఉంటుంది. సినిమాకు వస్తే... ఇదొక డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్. ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్ మీద రానటువంటి ప్రయత్నం చేస్తున్నాం. తప్పకుండా అందరికీ నచ్చే చిత్రమిది'' అని చెప్పారు.



# సఫారీ డిజైన్‌లో కపూర్ బ్యూటీ

బాలీవుడ్ లో ఎంత మంది సీనియర్ భామలున్నా కరీనా కపూర్ మాత్రం సంథింగ్ స్పెషల్. 43 ప్లస్ లోనూ 25 బ్యూటీలా సెగలు పెట్టించడం కరీనాకే చెల్లింది. వయసు ముదురుతోన్న కొద్ద అందం అంతకంతకు రెట్టింపు అవుతుందో తప్ప! తరుగుతోన్న సందర్భం ఎక్కడా కనిపించలేదు. ఇప్పటికే కరీనా ఇద్దరు పిల్లలకు తల్లైంది? కానీ బ్యూటీ విషయంలో ఇసుమొత్తు కూడా మార్పు కూడా రాలేదు. అదే ఫిట్ నెస్ మెయింటెన్ చేస్తూ నవనాయికలకు గట్టిపోటీనిస్తుంది. కరీనా మంచి ఫిట్ నెస్ ఫ్రీక్ కావడంతోనే ఇదంతా సాధ్యమైంది. తాజాగా కపూర్ బ్యూటీ స్టైలిష్ లుక్ ఒకటి ఇన్ స్టాలో చక్కెర్లు కొడుతుం ది. అందులో కరీనా షోల్డర్ లెస్ సపారీ తరహా డిజైన్ దుస్తుల్లో కనిపిస్తుంది. అమ్మడు అందంగా ముస్తాబై చైర్ లో కూర్చుని వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. Also Read - ఊర్ఫీని అరెస్ట్ చేసి లోనేసిన పోలీస్ క్యాట్ లుకింగ్ స్టైల్ కి ఎవరైనా పడాల్సిందే అన్నట్లు గా అలా ఓ భంగిమలో ఇచ్చిన ఫోజు సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. ఇక కరీనా స్టైల్ క్లీవేజ్ ఏమాత్రం తగ్గలేదు. తనదైన మార్క్ ఎలివేషన్ తో ఆకట్టుకుం టుంది. ఇది ఓ రెస్టారెంట్ లో క్యాప్చర్ చేసిన పిక్ . ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. కరీనా సినిమాల సంగతి చూస్తే అమ్మడికి `ఉడ్తా పంజాబ్`..`వీర్ ది వెడ్డింగ్` తర్వాత సరైన సక్సెస్ పడినట్లు కనిపించలేదు. భారీ అంచనాలమధ్య రిలీజ్ అయిన సినిమాలన్నీ డిజాస్టర్ల జాబితాలో చేరుతున్నాయి. ఆ రెండు విజయాల తర్వాత చేసిన నాలుగు సినిమాలు ఒకే రకమైన ఫలితాలు సాధించాయి. ఇటీవల రిలీజ్ అయిన ది `బకింగ్ హామ్ మర్డర్స్` కూడా అంచనాలు అందుకోలేదు. ఈ చిత్రానికి నిర్మాతగానూ వ్యహరిం చింది. ప్రస్తుతం `దిక్రూ`..`సింగం ఎగైన్` చిత్రాల్లో నటిస్తోంది.

# ఇండియాని రక్షించే వన్ మ్యాన్ ఆర్మీ 'టైగర్ 3'



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'టైగర్ 3'. ఈ మూవీ టీజర్, ట్రైలర్‌తో పాటు రీసెంట్‌గా రిలీజైన 'లేకే ప్రభు కా నామ్' సాంగ్‌తో మూవీపై ఎక్స్‌పెక్టేషన్స్ పీక్స్‌కి చేరుకున్నాయి. ఈ క్రమంలో నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ ఆడియెన్స్‌కి అనుకోని సర్‌ప్రైజ్‌ని ఇచ్చింది. 'టైగర్ ఈజ్ బ్యాక్' పేరుతో 50 సెకన్ల వీడియో ప్రోమోను విడుదల చేసింది. ఇందులో టైగర్ పాత్రలో నటిస్తోన్నసల్మాన్ ఖాన్ వన్ మ్యాన్ ఆర్మీలా శత్రువుల నుంచి దేశాన్ని నాశనం కాకుండా కాపాడటానికి పోరాటం చేస్తున్నారు. యష్ రాజ్ ఫిలిమ్స్ రూపొందిస్తోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా ఏక్ థా టైగర్, టైగర్, వార్, పఠాన్ చిత్రాల తర్వాత టైగర్ 3 రిలీజ్ అవుతోంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు టైగర్ 3 రిలీజ్ కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ బ్యానర్ నుంచి వస్తోన్న 5వ స్పై ఇంటర్ కనెక్ట్ ఫ్రాంచైజీ ఇది. తాజాగా విడుదలైన టైగర్ ఈజ్ బ్యాక్ ప్రోమోను గమనిస్తే.. అందులో ప్రతినాయకుడిగా నటించిన ఇమ్రాన్ హష్మి భారతదేశాన్ని నాశనం చేస్తానని బెదిరిస్తాడు. దానికి టైగర్ ఎలా స్పందించాడు.. విలన్‌కి ఎలాంటి షాకిచ్చాడనే విషయాన్ని అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రోమోలో చూపించారు

# మార్వెల్ స్టూ డియోస్ నుండి వస్తున్న 'దిమార్వెల్స్ 'తో జతకట్టిన సమంత !

ఈ దీపావళికి, ఈ పండుగ సీజన్లో గొప్ప యాక్షన్, అడ్వెంచర్ మరియు పూర్తిస్థాయి ఫ్యా మిలీ ఎంటర్టైన్మెంట్ను అందించడానికిసిద్ధంగా ఉన్న, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మార్వెల్ స్టూ డియోస్యొక్క దిమార్వెల్స్ నవంబర్ 10న విడుదల కానుండగా, మరింత ఉన్నతంగా పండుగను సెలెబ్రేటేరే చేసుకునేసమయం వచ్చి ంది! ఈ సంవత్సరం అతిపెద్దదీపావళి చిత్రాలలో ఒకటైన దీనిపైఅంచనాలు ఎక్కు వగా ఉండటంతో, సూపర్ స్టార్ సమంత హైదరాబాద్లో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్లో భారతీయ అభిమానుల కోసం పత్ర్యేక వీడియోను విడుదల చేసిఅభిమానులలో జోష్ పెంచారు. అలాగేదానికిసంబంధించి దేశవ్యా ప్తంగా రేపు, నవంబర్ 4న అన్ని ఫార్మాట్లలో ముందస్తు బుకింగ్లు ప్రారంభమవుతాయని పక్రటించారు! 2019 బ్లాక్బస్టర్ హిట్ 'కెప్టెన్ మార్వెల్' కోసం మార్వెల్ స్టూ డియోస్తో ఆమెచిరస్మరణీయ అనుబంధం తర్వాత, ఎల్లప్ప డూ నిజమైన బ్లూ సూపర్ హీరో అభిమాని అయిన సమంత, సినిమా కోసం తన ఉత్సా హాన్ని తన అసమానమైన శైలిలో ప్రేక్షకులతో పంచుకుని, వారిని స్వాగతించడానికితిరిగివచ్చి ంది. సమంత హైదరాబాద్లో 'ది మార్వెల్స్ ' కోసం పత్ర్యేక వీడియోను ఆవిష్కరించినప్ప డు, ఆమెతన సూపర్హీరో గురించి తన ఎక్సైట్మెంట్ను తెలియజేసిందిమరియు వారిసినిమాపైతమకున్న అభిమానాన్ని చాటుకోవడానికి సినిమా పాతల్ర గేటప్లలో వచ్చి న పత్ర్యేక అభిమానులలో పవర్-పోజ్ ఇచ్చింది! దిమార్వెల్స్ గురించి మరియు కెప్టెన్ మార్వెల్ పట్లతనకున్న ప్రేమను పంచుకుంటూ సమంత, "కెప్టెన్ మార్వెల్ ఎప్ప డూ నాకు అత్యంత ఇష్టమైన సూపర్ హీరోలు మరియు అవెంజర్, ఈ ఎపిక్ దీపావళి ఎంటర్టైనర్ కోసం మరోసారిమార్వెల్ ఇండియాతో జతకట్టడానికినేను థ్రిల్లర్గా ఫీల్ అవుతున్నా ను. ఒకరు కాదు ముగ్గురు శక్తివంతమైన సూపర్ హీరోలు ఈసారి చెడుపైమంచి సాగించే అంతిమ యుద్ధంలో పోరాడుతున్నా రు! మార్వెల్స్ సినిమా థియేటర్లలో ఎపిక్ యాక్షన్-ప్యా క్డ్ ఎంటర్టైనింగ్ రైడ్ లాగా మనకు ముందుకు వస్తుందిమరియు ఈ దీపావళికిపెద్ద స్క్రీన్పైచూడటానికినేను ఉత్సహంగా ఎదురుచూస్తున్నాను!" అని అన్నారు.

